మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# చట్టమా..రాజకీయమా..?!

◆ ఎస్సీపైనే..ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

◆ విచారణ లేకుండానే ఆగమేఘాలపై కేసు నమోదు

◆ బిజినేపల్లి ఎస్ఐ వింత వైఖరి

**ఇదీ సంగతి..**

బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం సుబ్బయ్య కాలనీలో విద్యుత్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా విద్యుత్ వాడుకుంటున్నారంటూ పలువురు గృహ వినియోగ దారులకు పెనాల్టి వేశారు.ఇందుకు బాధ్యుడంటూ అదే కాలనీకి చెందిన బోనాసి భీమయ్య అనే వ్యక్తిని ఎందుకు ఫిర్యాదు చేశా వంటూ ప్రశ్నించినట్లు తెల్సింది. ఈ విషయంలో వివాదం రేగింది. ఇది గత నెల 10వ తేదీన జరగగా బోనాసి భీమయ్య 17రోజుల తర్వాత బిజినేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపైకి కొందరు వ్యక్తులు కత్తులు గొడ్డళ్లు తీసుకుని వచ్చారని పెనాల్టీ డబ్బులు కట్టాలని లేదా చంపుతామంటూ తననూ తన కుమారుడిని బెదిరించాడని పిర్యాదులో పేర్కొన్నాడు. పైగా తాను బిజెపి స్టేట్‌లీడర్‌ను అని పార్లమెంట్ కాంటెస్టు క్యాండెట్ నంటూ పేర్కొన్నాడు. తనపైకి వచ్చిన వారిని పాలెం 4వ వార్డు సభ్యుడు, బిజినేపల్లి ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రోత్సహిస్తున్నారంటూ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతోపాటు తనకూ తన కుటుంభానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్,సిఆర్‌పిఎఫ్‌లతో రక్షణ కల్పించాలని కోరారు.4వ వార్డు సభ్యుడు,ఎంపిపి శ్రీనివాస్ గౌడ్‌పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలంటూ కోరారు.

**జరిగిందేంటి..**

గత నెల 27న బిజినేపల్లి పోలీసులకు ఫిర్యాదు అందగానే ఎస్ఐ కృష్ణ ఓబుల్ రెడ్డి వెంటనే ఎస్సీ ఎస్టీ తోపాటు ఇతర సెక్షన్ల క్రింద కేసు రిజిస్టర్ చేశారు. కాగా ఎంపిపి తోపాటు 5వ వార్డు సభ్యుడిపై కూడా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. వాస్తవానికి ఫిర్యాదు ఇచ్చింది.4వ వార్డు సభ్యుడిపై కాగా ఎలాంటి సంబంధంలేని ఎస్సీ అయిన 5వ వార్డుసభ్యుడిపైనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం హాస్యాస్పదంగా మారింది. ఈ విషయంలో అంతర్గత రాజకీయ వివాదాలకు ఆజ్యం...బిజినేపల్లి మండల టిఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయి. అసలు ఈ మండలంలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా పలువురు ప్రశ్నిస్తుండటం,పలు వివాదాలు చోటు చేసుకోవడం కూడా జరుగుతుంది. ఇటీవలే బిజినేపల్లి ఎంపిపిపై స్వతం పార్టీ వారే అవిస్వాసతీర్మానం పెట్టేందుకు ఉద్యుక్తులయినట్లు వార్తలు వచ్చాయి. ఈక్రమంలో అవిస్వాసం ఎందుకు తానే స్వచ్ఛందంగా రాజీనామ చేస్తానంటూ ఎంపిపి సైతం తేల్చి చెప్పడంతో ఈ అంశం మండలంలో చర్చనీయాంశంగా మారింది.కాగా ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీకి ఎదురు గాలి వీస్తుండటం ఎమ్మెల్యే పట్ల సైతం అసమ్మతి పెరుగుతుండటంతో రాజీనామఅయినా, అవిస్వాసమైనా పార్టీ ప్రతిష్ట మరింత దెబ్బతింటుందన్న అభిప్రాయంతో ఆవిషయాన్ని తాత్కాలికంగా సద్దుమణిగేలా చూసినట్లు ప్రచారం జరిగింది.ఇదిలా ఉండగా ఒక అధికారపార్టీ ఎంపిపిపై ఎలాంటి ప్రాథమిక విచారణ జరపకుండా ఎస్సీ ఎస్టీ కేసు ఆగమేఘాలపై నమోదు చేయడం వెనక కేవలం ఎస్ఐ నిర్ణయం మాత్రమే కాదని కచ్చితంగా ఆయనపై రాజకీయపెద్దల వత్తిడి ఉంటుందన్న భావనకూడా సర్వత్రా వ్యక్త మవుతున్నది. ఏది ఏమైనా ఈకేసు పోలీసుల పనితీరుకు మచ్చతెచ్చేదే కాకుండా అధికార పార్టీ అంతర్గతరాజకీయాలకు ఆజ్యంపోసినట్లుగానే భావిస్తున్నారు.

పిర్యాదురాగానే వచ్చిన ఫిర్యాదులోని వాస్తవాలపై ప్రాథమికంగా విచారణ జరిపి కేసు నమోదు చేయడం సహజం. సంఘటన జరిగిన రోజు ఫిర్యాదు రోజుకు మధ్య పక్షం రోజులకుపైగానే వ్యవధి.ఫిర్యాదు దారుడికి ఎలాంటి గాయాలు కానీ ఇతర భయాందోళనతో తల దాచుకున్న దాఖలాలు లేవు. ఇవన్నీ ఏవీ పోలీసులు లెక్కలోకి తీసుకోలేదు. ప్రాథమిక విచారణ జరపనూలేదు. ఫిర్యాదు అందిన వెంటనే క్షణాల్లో కేసు కట్టేశారు. ఈ కేసులో మండల స్థాయి ప్రజా ప్రతినిధి ఉన్నందున నిజానిజాలు ఏంటన్న కనీస ఆలోచన సైతం చేయలేదు. చేసింది సైతం సాదా సీదా కేసు కాదు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు. ఇక ఘనత వహించిన ఈ పోలీస్ అది కారి మరో అడుగు ముందుకు వేసి ఒక వార్డు సభ్యుడిపై ఫిర్యాదు రాగా మరో వార్డుకు చెందిన ఎస్సీ వ్యక్తి పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారంటే కేసు నమోదులో ఎంతగా ఆతృత వ్యక్తం చేశారో స్పష్ట మవుతుంది. నిజంగా బాధితుడికి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యమా లేక ఇందులో ఏదైనా రాజకీయ కోణం ఉందా అన్న అనుమానాలు కూడా బిజినేపల్లి మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

*నాగర్‌కర్నూల్ ప్రతినిధి,అక్టోబర్ 1 ప్రభాతవార్త:*



బిజినేపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట పాలెం దళితులు



బిజినేపల్లి ఎస్ఐ కృష్ణఓబుల్‌రెడ్డితో మాట్లాడుతున్న పాలెం గ్రామస్తులు

# రూపాయి లంచం అడిగినా సహించం

◆ సంక్షేమ పథకాల్లో అవినీతికి ఆస్కారం లేదు

◆ పింఛన్ల పంపిణీలో తెలంగాణ సర్కార్ రికార్డు

◆ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు1 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని ప్రభుత్వ పథకాలన్ని ఉచితంగానే అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస గౌడ్ అన్నారు. సంక్షేమ పథకాలు అందుకునే లబ్దిదారులు దళారుల జోలికి వెళ్లొద్దని సూచించారు. అవి ఇస్తాం, ఇవి ఇస్తామని లంచం డబ్బులు అడిగితే ఎవరికి రూపాయి కూడా ఇవ్వవద్దని ఈ విషయంలో సహించేది లేదని మంత్రి తేల్చిచెప్పారు. పేదలకు ఆసరా పెన్షన్లు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ల విషయంలో ఎక్కడ లేని విధంగా రికార్డు స్థాయిలో అర్హులను గుర్తించి పెన్షన్లు అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. మహబూబ్‌నగర్ నలంద ఆటో స్టాండ్ సమీపంలో కమలా గార్డెన్‌లో 19,20,40,41 వార్డుల పరిధిలోని 263 మంది లబ్దిదారులకు కొత్త పింఛన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన లబ్దిదారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్ పట్టణంలో 10515 మందికి నెలకు రూ. 31.76 లక్షల మేర పింఛన్లు వచ్చేవని తెలంగాణ ఏర్పడిన తర్వాత 19907 మందికి నెలకు రూ. 4.24 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఒక్క జులై నెలలోనే 4739 కొత్త పింఛన్లు మంజూరు చేశామని వీరికి నెలకు రూ. 99.10 లక్షలు అందిస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోనే పింఛన్ల రూపంలో ఏడాదికి రూ. 50.88 కోట్లు,గత ఎనిమిది ఏళ్లలోఒక్క పింఛన్ల కోసమే రూ. 407.04 కోట్ల నిధుల్నిప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. తెలంగాణలో అమలవుతున్నట్లు రూ. 2016, రూ. 3016 పింఛన్లు ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నాయో లేదో ప్రజలు గమనించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. పక్కనే ఉన్న కర్ణాటకలోఈ పింఛన్లు ఇస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు,పింఛన్లు సహా అన్ని సంక్షేమ పథకాలు పేదలకు ఉచితంగానే అందిస్తామని, దళారులను ఎవరిని నమ్మిమోసపోకండని మంత్రిప్రజలకు సూచించారు. ఎవరైనా ఒక్క రూపాయి లంచం అడిగినా పోలీసుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయాలని అలాంటి వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న దళారులు, అక్రమార్కుల పట్ల అధికారులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి కోరారు.కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, వైస్ ఛైర్మన్ గణేష్, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్, కౌన్సిలర్ షబ్బీర్ పాల్గొన్నారు.



కొత్త పింఛన్ల కార్డులు అందజేస్తున్న మంత్రి

# పిడుగుపడి మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

**వెల్దండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని ఈదమ్మ బండ తాండకు చెందిన గిరిజన మహిళలు నాన్కు, రుక్మిణిలు గత ఐదు రోజుల క్రితం పిడుగుపాటుకు గురై మృతి చెందారు. మృతుల కుటుంబాలను శనివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. పిడుగు పాటు సంఘటనలో గాయపడిన కళను పరామర్శించి రూ.2వేలను అందించారు. చెర్కూర్ గ్రామ పంచాయతీకి చెందిన లక్ష్మమ్మ మృతి చెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మాజీ ఎంపీపీ జయప్రకాష్ మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉప్పు అపర్ణ తిర్మల్‌రావు, రామకృష్ణ, రేవతి రాజశేఖర్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, నాయకులు శ్రీనునాయక్, కిరణ్, రాచూర్ తాండ హరికిషన్‌నాయక్, సజ్యానాయక్, శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ లాలునాయక్, జలేందర్, జగదీశ్వర్, నాగేష్, శ్రీనివాసులు, శ్రీహరి, మల్లేష్, శశికుమార్, శంకర్, జగన్, బస్వరాజు, మహిపాల్ తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

● జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణమ్మ, ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల



బతుకమ్మ ఆడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యే ఆల సతీమణి

**చిన్నచింతకుంట,అక్టోబరు1 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ అని జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణమ్మ, స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల సంయుక్తంగా అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని సంత బజారు లో బతుకమ్మ వేడుకలకు హాజరై మహిళలతో బొడ్డెమ్మలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ పండుగలు వెలుగులోకి వచ్చాయని కెసిఆర్ పాలనలో తెలంగాణ సంస్కృతికి అనుగుణంగా పండగలను జరుపుకుంటున్నామని వారన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలన్నదే కెసిఆర్ అభిమతమన్నారు. బతుకమ్మ పండగను మహిళలు భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రకృతి పండగ బతుకమ్మను అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము, మండల అధ్యక్షులు కోట రాములు, తహసిల్దార్ జె. సువర్ణరాజ్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, గ్రామసర్పంచ్ జె.మోహన్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులురాఘవేందర్‌రెడ్డి,ఆయా గ్రామాలసర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత సంతానంపై ఉంది

● నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య

**నాగర్‌కర్నూల్,అక్టోబరు1 ప్రభాతవార్త:** వయోవృద్ధులకు సముచిత గౌరవం ఇస్తూ ఆదరించాల్సిన బాధ్యత వారి సంతానంపై ఉందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పి. పద్మావతి అన్నారు. శనివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని జిల్లా మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయిగార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా జడ్పీ ఛైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దలు ఇంటకి ఒక దీపంలా ఉంటారు తప్ప వారు ఏ మాత్రం ఇంటికి భారం కాదని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని కోరుతూ తాము కష్టాలు పడుతూ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తారన్నారు. తీరా ప్రయోజకులు అయ్యాక తమ తల్లిదండ్రులను నిరాదరణ చేసి చివరకు వృద్ధాశ్రమాల్లో చేర్పించడం సరైంది కాదన్నారు. రేపు వాళ్ల పిల్లలను సైతం అదేపని చేస్తారని అందుకే పిల్లలకు చదువుతో పాటు మంచి సంస్కారం నేర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్యంలో అనాధలు కాకుండా ఉండేందుకు 2016 ఆసరా పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్నారని కొనియాడారు. ఇప్పుడు 57 సంవత్సరాల వయస్సు వారికి ఆసరా పింఛన్‌కు అర్హులుగా ఉత్తర్వులు జారీ చేసి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వయోవృద్ధులను శాలువాలతో సన్మానించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ కలెక్టరేట్ నుండి వయోవృద్ధుల ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా వయోవృద్ధులను నిరాదరణకు గురిచేస్తే ఆర్డీఓకు అప్పీల్ చేసుకుంటే వారికి వయోవృద్ధుల చట్టం ప్రకారం తగు న్యాయం ఇప్పించడం జరుగుతుందన్నారు. అక్కడ వారికి న్యాయం జరగలేదని అనిపిస్తే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలియజేశారు. వయోవృద్ధులు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి వృద్ధాప్యం తప్పదని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు తల్లిదండ్రులను గౌరవించే సంస్కరం నేర్పించాలన్నారు. ఎవరైనా తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అనాధలుగా వదిలేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో తోడుగా ఉండి మానవ విలువలను కాపాడాలని సూచించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి మాట్లాడుతూ తమశాఖ ద్వారా వయోవృద్ధులకు అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. వారి సమస్యలకు హెల్ప్‌లైన్ నంబర్ 14567 ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయపరమైన సమస్యలు ఉంటే ఇంటికి వచ్చి తెలుసుకుని ఉచితంగా సేవలందించడం జరుగుతుందన్నారు.నిరాదరణకు గురైన వారు ఇప్పటివరకు 21 ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఆరుగురిపై కేసులు సైతం చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా అనాధలు ఉంటే వయోవృద్ధులు ఇబ్బందులు పడుతుంటే మా హెల్ప్ లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లాలో 4 వృద్ధాశ్రమాలు ఉన్నాయని వాటిలో 109 మంది ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధుల ఫోరమ్ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ చట్టం గురించి అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అవగాహన లేక సమస్యలు పరిష్కరిం కావడం లేదన్నారు. కార్యక్రమానికి పోలీస్ శాఖ నుండి అధికారులు, ఆర్డీఓలు ఏ ఒక్కరు హాజరు కాకపోవడంపై అసంతృప్తికి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఎ నర్సింగ్ రావు, వివేకానంద స్వచ్ఛంద సంస్థ నుండి రామకృష్ణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నుండి సుధాకర్, నర్సయ్య, లక్ష్మారెడ్డి, జి. రామచంద్రయ్య, కృష్ణయ్య, శ్రీధర్, సుధాకర్, సిడబ్ల్యుసి ఛైర్మన్ లక్ష్మణ్‌రావు, వయోవృద్ధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి బంగారయ్య

# వ్యాపారంపై అవగాహన పెంచుకోవాలి

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్



**నాగర్‌కర్నూల్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** రైతు ఉత్పత్తి సంఘాలు విజయవంతం అయి ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ముందుగా అలాంటి వ్యాపారం చేస్తున్న సంస్థలను సందర్శించి వ్యాపారంపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ రైతు వేదికలో రైతు ఉత్పత్తి సంఘాలు, నాబార్డు డిడిఎం బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులతో ఈక్విటీ గ్రాంట్, క్రెడిట్ గ్యారంటీ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి కంపెనీలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే మార్కెట్ ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై విషయ పరిజ్ఞానం అవసరమని తెలిపారు. రైతు ఉత్పిత్తి దారుల కంపెనీలు ముందుకు సాగాలంటే ఇంతకు ముందు ఇలాంటి వ్యాపారం చేస్తున్న వారిని సంప్రదించి ఒడిదుడుకులు, లాభ నష్టాలపై విషయ పరిజ్ఞానం పొందాలన్నారు. వారు పండి ంచిన ఉత్పత్తులకు విలువను జోడించి అమ్మితే లాభసాటిగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా తమకు మ్యాచింగ్ గ్రాంట్స్ రావాలంటే ముందుగా తమ వాటా జమచేయాల్సి ఉంటుందన్నారు. చాలామంది తమ పెటుబడిని మౌలిక సదుపాయాలు, యంత్రాలను కొనుగోలు చేయుటకు పెట్టే స్తారని తర్వాత వ్యాపారం చేయుటకు తమ దగ్గర పెట్టుబడి ఉండదన్నారు. అలాంటి పరిస్థితిలో ఇంతకు ముందు తెచ్చిన బ్యాంకు రుణాలను వాయిదాలు తిరిగి చెల్లించలేక ఇటు వ్యాపారం చేయలేక ఇబ్బందులు పడి నష్టాలతో తమ వ్యాపారాన్ని మూసుకుంటారన్నారు. అందుకే తమ పెట్టుబడి వ్యాపారం చేసేందుకు ఉంచుకోవాలని కనీసం రెండు, మూడు సంవత్సరాలు నిలదొ క్కుకుని వ్యాపారం చేస్తే ఆ తర్వాత ఖచ్చితంగా లాభాలు ఆర్జించవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న సెంట్రల్ సెక్రాట్, నాబార్డు, ఐకెపి నుండి ఉన్న రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు సుసరతతో నిలదొక్కుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌గా వచ్చిన ఎస్. నాగబ్రహ్మాచారి ఈక్విటీ గ్రాంట్, క్రెడిట్ గ్యారంటీ పథకం లక్ష్యాలు, అర్హతలు, రైతు ఉత్పత్తిదారులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవ సాయ అధికారి పి. వెంకటేశ్వర్లు,నాబార్డు జిల్లా అధికారి డిడిఎం షన్ముఖచారి, జిల్లా రైతు ఉత్పత్తిదారుల వివరాలు అనుబంధాలను కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌సి నుండి ప్రసన్న, రిసోర్స్ పర్సన్ ఎస్.నాగబ్రహ్మాచారి, కెవికె కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ పాండే, రైతు ఉత్పత్తి దారుల కంపెనీ డైరెక్టర్లు, సిఈఓలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూంల అవినీతిపై

# సిబిఐ విచారణ జరిపించాలి

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అవినీతికి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలి: బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి

**మహబూబ్‌నగర్,అక్టోబరు1 ప్రభాతవార్త:** పాలమూరు పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో జరిగిన అవినీతిపై సిబిఐ ఎంక్వైరీ జరిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ చౌరస్తాలో డబుల్ బెడ్‌రూంలో జరిగిన అవినీతిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు పట్టణంలో పేద ప్రజల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో ప్రభుత్వం 100 ఇండ్లకు డిప్పు తీసి మిగతా వాటిని గోప్యంగా ఉంచి, పరోక్షంగా అవినీతి అక్రమ దందాలకు దారి చూపిన వారు జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అని ఆయన ఆరోపించారు. ఈ అవినీతి అక్రమార్కులు తన కొఠారిలోని కొందరు డబుల్ బెడ్‌రూం ఆశావాహుల నుంచి రెండు లక్షలు, మూడు లక్షలు బేరం కుదుర్చుకుని దొంగ సర్టిఫికెట్లు ఇచ్చి దొంగ దందా నడిపించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారుల దగ్గర ఉండాల్సిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల తాళాలు అవినీతిపరుల చేతులకు ఎలా ఇచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ అధికారులు, మంత్రి కనుసన్నల్లోనే ఈ దందా నడిపించారన్నారు. మంత్రి పిఎ కుమారుడిని పెట్టి ఈ అక్రమ దందాకు ఆజ్యం పోశారనివారన్నారు.దీనికి బాధ్యత వహిస్తూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో భారతీయ జనతా పార్టీ పేద ప్రజల తరపున పెద్ద సంఖ్యలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. కలెక్టర్‌పైన కూడా కమిషనరేట్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, పడాకుల సత్యం, కోశాధ్యక్షులు పాండురంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, సంపత్, బొంగు గంగన్న, ప్రవీణ్ యాదవ్, రాచాల శ్రీధర్, నవీన్‌రెడ్డి, ఫరూఖ్, యాదయ్య పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

# టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు న్యాయం: టిజిసిసి ఛైర్మన్



కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం, వాల్యానాయక్‌ను సన్మానిస్తున్న గిరిజన ప్రజాప్రతినిధులు

**బాలానగర్,అక్టోబరు1 ప్రభాతవార్త :** గిరిజనులకు 6శాతం నుండి 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జిఓ జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట యావత్ గిరిజన జాతి నడుస్తుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ ఛైర్మన్ రామావత్ వాల్యానాయక్ అన్నారు. శనివారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా వాల్యానాయక్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గిరిజనులు రిజర్వేషన్ సాధన కొరకు ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనుల పోరాటాన్ని గుర్తించి గిరిజనులకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ను 4శాతం పెంచి మొత్తం10 శాతం చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా అడగక ముందే గిరిజనులకు గిరిజన బంధును ఇస్తానని ప్రకటించి గిరిజనుల ఆపద్బాంధవుడుగా సీఎం కెసిఆర్ నిలిచారని అభివర్ణించారు. రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో కెసిఆర్ వెంట దేశ గిరిజనులందరు క్రియాశీలకంగా పని చేస్తారని వాల్యానాయక్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులుబాలునాయక్,ఎంపిటిసి రామ్‌నాయక్, సర్పంచ్‌లుగోపినాయక్,రవినాయక్, పీర్యా నాయక్, రమేష్‌నాయక్, జగన్‌నాయక్, కుర్వ శ్రీనివాస్‌యాదవ్, సేవ్యానాయక్,బిచ్చునాయక్,అరుణ్‌నాయక్, రతన్‌రాథోడ్, జరుపులశ్రీను,రెడ్యానాయక్,శ్రీనునాయక్,గోపినాయక్,గణేష్‌నాయక్ పాల్గొన్నారు.

## మహిళలందరికి బతుకమ్మ చీరల పంపిణీ



బతుకమ్మ చీరలు అందజేస్తున్న సర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్

**రాజాపూర్,అక్టోబరు 1 ప్రభాతవార్త :** ఆడపడుచుల ఆనందం కోసమే టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏడాది బతుకమ్మ చీరలను ఉచితంగా పంపిణీ చేస్తుందని కుచ్చర్‌కల్ గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు గ్రామంలో మహిళలందరికి చీరలను పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తుందని ఆడపడుచులకు చిరుకానుకగా బతుకమ్మ చీరలు అందజేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్ల వెంకటమ్మ, వార్డు సభ్యులు రాములు, చీమల మల్లేష్, బోయరాజు, రాజేంద్రగౌడ్, షబానాబేగం, కృష్ణయ్య, నర్సమ్మ, జింకల జయమ్మ, శివలింగం, మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూజలందుకొంటున్న దుర్గామాతలు

**● కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి వేడుకలు ● వివిధ అలంకరణలలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర రూరల్,అక్టోబరు1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శనివారం దుర్గామాత అమ్మవారు నిత్యపూజలందుకొన్నారు. గత కొన్ని రోజులుగా దేవిశరన్నవరాత్రి వేడుకలు మండలంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో దుర్గామాత అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర,లక్ష్మీపల్లి కనకదుర్గామాత ఆలయాలలో ఆమ్మవారు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిచ్చారు. దాదాపు 9 రోజుల పాటుఅమ్మవారిని సాంప్రదాయ రీతిలోపూజలు చేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**వాసవిమాత ఆలయంలో వెంకటేశ్వరస్వామి అలంకరణలో:** దేవరకద్రలోని శ్రీ వాసవిమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు శనివారం వెంకటేశ్వరస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా నవగ్రహ మంటపారాధన పూజా కార్యక్రమాని నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**లక్ష్మీపల్లిలో మహాలక్ష్మీ అలంకరణలో:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా శనివారం దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మీ అలంకరణలో దర్శనమిచ్చింది.ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని కూడ నిరహించారు.

**కౌకుంట్లలో:** దేవరకద్ర మండలంలోని కౌకుంట్లలో దుర్గామాతకు గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అలంకరించి ఈ పూజలు నిర్వహించారు. అలాగే హోమం పూజా కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నకిషన్‌రావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో అమ్మవారి అలంకరణ



**పెబ్బేరు రూరల్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం దేవి నవరాత్రులు 5వ రోజు పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి విగ్రహానికి 1కోటి 5లక్షల 53వేల 251రూ.లతో అలంకరించడం జరిగింది. పెబ్బేరు మండలంలోనే ఇదే అత్యధికం. కొత్త భారత కరెన్సీ నోట్లతో గజమాల అల్లి దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు

**వీపనగండ్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో దేవినవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధనలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నాడు భక్తులు అమ్మవారికి గ్రామంలో దేవి నవరాత్రుతోల్ల భాగంగా అమ్మవారిని ధనలక్ష్మి అవతారంగా 23,51,116 రూ.లతో అలంకరించి అమ్మవారిని పూజించడం జరిగింది. ఈ కార్యక్రమం ధనలక్ష్మి దుర్గామాత వారు న్విహించినట్లు వెంకట్‌రెడ్డి, నక్క విష్ణు, కోట్ర శ్రీకాంత్, వీరబాబు, రాజేష్ గౌడ్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాత్యాయిని దేవిగా అమ్మవారు

**గోపాల్‌పేట,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని శ్రీ ఈశ్వరస్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు కాత్యాయనిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా ప్రత్యేక పూజలు శ్రీమహాలక్ష్మి అమ్మవారిగా అలంకరించి పూజలు గావించారు. కుంకుమార్చన, తదితర కార్యక్రమాలు నిర్వమించారు. పూజారులు గంతామఠం మహేశ్వరయ్య, గిరిజా శంకర్, శశాంక్‌లు పాల్గొన్నారు.అదేవిధంగా చెన్నకేశవ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. పూజారులు రంగాచార్యులు, కృష్ణాచార్యులు పాల్గొన్నారు.

## శాఖంబరి దేవీగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

**వెల్దండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి ఆలయంలో అమ్మవారిని శాఖంబరి దేవీ అలంకరణ చేసి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురంగనాయక స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్, పాపిశెట్టి రాంమోహన్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాసవీమాత అనుగ్రహానికి పాత్రులు కావాలని వారు పేర్కొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో పీఆర్‌ఓ మిర్యాల రాజయ్య, మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పూరి రమేష్, పూరి వజ్రలింగం, జూలూరి కుమారస్వామి, తిరుపతయ్య, సత్యానారాయణ, ఈశ్వరయ్య, అనిల్, సంతోష్, సైదులు, కిరణ్ ఉన్నారు.

## శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణతో దర్శనమిచ్చిన దుర్గామాత

**ఉప్పునుంతల,అక్టోబరు1 ప్రభాతవార్త:** దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఉప్పునుంతల మండలంలో శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 6వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో ఆలయ నిర్వాహకులు, మహిళా భక్తులు అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బిసి కాలనీ, కంసాన్‌పల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాలలో అమ్మవారికి గులాబీరంగు చీరలో అలంకరించి క్షీరాన్నం నైవేద్యం సమర్పించారు. ఆయా మంటపాలలో పూజారి శ్రీనివాస్‌శర్మ ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటి నిర్వాహకులతో పాటు భక్తులు కట్ట సుగుణమ్మ, తుమ్మల అనిత, కర్నాటి సుమలత, కట్ట లక్ష్మమ్మలు పాల్గొన్నారు.

01ఎంబిఎన్‌ఆర్ 15: ఉప్పునుంతల శివాలయంలో శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణ చేస్తున్న భక్తులు

## ఘనంగా వాసవిమాతకు కలశాభిషేకం

**దేవరకద్ర రూరల్,అక్టోబరు1 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవిమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలోభాగంగా వాసవిమాత అమ్మవారికి కలశాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానంపూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి,హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అల్లంపల్లిస్వప్న,బాలమణెమ్మలఅధ్వర్యంలో అభిషేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎమ్మెల్యే ఆలను కలసిన టీఆర్ఎస్ యూత్‌నాయకులు

**దేవరకద్ర రూరల్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మడంలం టీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డిని కలిశారు.ఈ కార్యక్రమంలో యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,సయ్యద్ జకీ,హన్మంతు,నవీన్,సాయికిరణ్‌ల అధ్వర్యంలో ఎమ్మెల్యే ఆలకు వారంతా కలసి పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో మూగా జిల్లా కార్యవర్గసభ్యుడు కర్ణంరాజు, సత్యం సాగర్, వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్,దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ దోకూర్ నరేంద ర్‌రెడ్డి,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష,కొండారెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షుడు బొల్గం బాల్‌రాజ్, మెడికల్‌షాపురాము,బీసుశ్రీనివాస్‌రెడ్డి,ఉస్కిళ్ళ వెంకట్రాములు,దొబ్బలి అంజనేయులు రాధాకృష్ణ ,గౌస్, ఖాజాపాష,గౌస్,బైడ్లరాములు,హన్మిరెడ్డి.పాష,ఆల సైనికుడు హజ్జు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి

**▸▸ ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు**
**▸▸ శాఖంబరి దేవీ అలంకరణలో వాసవీమాత**

**కల్వకుర్తి, అక్టోబర్1, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాసవీమాత నిత్య పూజలు అందుకుంటూ రోజుకో అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు.వాసవీమాతను కొలిచి భక్తులు అమ్మవారికటాక్షాన్ని పొందుతున్నారు. దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు శాఖంబరి దేవీ అలంకరణలో అమ్మవారిని భక్తులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు యాంత్రీక జీవితానికి అలవాటు పడి దైవ మార్గానికి దూరమవుతున్నారని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు విరజిల్లుతా యని ఆలయ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు అన్నారు. అమ్మ వారి ఉత్సవాల్లో భాగంగా లయన్ క్లబ్ గవర్నర్ జూలూరి రఘు దంపతులు విచ్చేసి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొ న్నారు.వాసవీమాతను భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ శాంతులతో పాటు అష్టయిష్వర్యాలు సమకూరుతాయన్నారు. సుఖమ యమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని,అలాంటి జీవితంఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందన్నారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికిప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.



వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జూలూరి రమేష్‌బాబు దంపతులు, లయన్ క్లబ్ గవర్నర్ జూలూరి రఘు దంపతులు

అమ్మవారికి,పరివార దేవతలకు అభిషేకాలు,ప్రాత:కాలపూజలు ఆలయ పండితులు నిర్వహించారు. దంపతుల చేత అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం గీత ప్రచార సమితి కల్వకుర్తి బృందం ఆధ్వర్యంలో భగవద్గీత, విస్ణు సహస్త్రనామ, లలితా సహస్త్రనామ, హనుమాన్ చాలీసా, సామూహిక పారాయ ణాలు చేపట్టారు.భక్తులకు నాగశివలక్ష్మి వారిచే ధార్మికోపన్యాసం చేశారు. కొల్లాపూర్ నాగస్వరబృందం వారు చేసిన విన్యాసాలుఎంతగానో అలరించాయి.ప్రదోష పూజలు, మంగళ హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణల కార్యక్రమాలను భక్తులకు అత్యంతభక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం ఆలయఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు,ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులనుపూలమాలలు,శాలువాలతోసన్మానించి మెమోంటోలను బహుకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్య క్షులు కంది ప్రవీణ్, ఉత్సవకమిటీ ప్రధాన కార్యదర్శులు నారాయణ రాజు, దుగ్గి వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారిశివ్వ జగదీశ్వర్,అదనపు కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, గోపాల్,వాస శేఖర్, మిల్లర్లు సభ్యులు మండల, పట్టణ అర్య వైశ్య సంఘం,అవోపా మరియు ఆర్యవైశ్య, యువజన సంఘం, ఆర్య వైశ్య మహిళాసంఘం,వాసవీక్లబ్,వాసవివనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

## ఆదర్శ గ్రామం కోసం పాటుపడదాం: రాజాపూర్ సర్పంచ్

**రాజాపూర్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఆదర్శమైన రాజాపూర్ గ్రామాన్ని తీర్చిదిద్దుతామని అందుకు పంచాయతీ పాలకవర్గం, ప్రజలు, అధికారులు సహకరించి కృషి చేయాల్సిన అవసరం ఉందని రాజాపూర్ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఈ మేరకు రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి తహసిల్దార్ రాంబాయి, ఎంపిడిఓ లక్ష్మిదేవి తదితరులు హాజరయ్యారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, అవసరమైన చోట దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామస్తులు కూడా ఎప్పటికప్పుడు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి,పొడి చెత్తను వేరుచేసి పరిశుభ్రమైన రహదారుల నిర్మాణం కోసం పాటుపడాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా గ్రామంలో అభివృద్ధికి కృషి చేసి సహకరించి ఉత్తమమైన, ఆదర్శమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల, గ్రామస్తుల సంపూర్ణ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని సర్పంచ్ బచ్చిరెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, ఎఎంసి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, మాజీ ఎంపిపి నర్సింలు, వార్డు సభ్యులు రమేష్, దస్తగిరి, నాయకులు నరహరి, సత్తయ్య, యాదగిరి, అల్లె తిరుపతి,సున్నపు శ్రీనివాస్, బైండ్ల నరసింహ, బి. నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీలో మాట్లాడుతున్న సర్పంచ్ బచ్చిరెడ్డి

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**వనపర్తి రాజీవ్‌చౌక్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** గిరిజన సేవా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు 10% రిజర్వేషన్ జీఓ ఇచ్చినందుకు వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గిరిజనులకు జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ లేక చాలా నష్టపోవడం జరిగింది అన్నారు. ఈ విషయాన్ని గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మామీ మేరకు 10%రిజర్వేషన్ అమలు చేస్తు జీఓ 33ను విడుదల చేయడం హర్షించదగ్గ విషయం అని నాయకులు అన్నారు. జీఓను గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లకు కూడా వర్తింపజేయాలని వారు కోరారు. ఈ జీఓ రావడానికి కృషి చేసిన గిరిజనమంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, వివిధ గిరిజన సంఘాల నాయకులకు, విద్యార్థి సంఘాల నాయకులకు, ఉద్యోగ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి మున్సిపల్ చైర్మెన్, తెరాస జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్ లు పాల్గొని గిరిజన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు పి.జాత్రు నాయక్, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌నాయక్,సర్పంచులు జయరామ్, రాధాకృష్ణ,రామకృష్ణ, నాయకులు శ్రీధర్ నాయక్, చంద్రునాయక్,లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, శక్రునాయక్,నారాయణ, జానయ్య, శంకర్,బస్తీరం, తారు,బద్రు, రాజ్‌కుమార్, బాబు ,రాజు ,రమేష్, చందు, మోతిలాల్, తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

**వెల్దండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రకటించి జీవో జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శనివారం ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బాణావత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనుల న్యాయమైన కోరికను సీఎం కేసీఆర్ తీర్చినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, సర్పంచ్‌లు శ్రీనునాయక్, కుమార్, పత్యానాయక్, హన్మంతు,అంజయ్యయాదవ్, లాలునాయక్, భిక్షపతి తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజన నాయకులు

## అంగన్వాడీ సెంటర్‌లో బాలామృతం పంపిణీ



బాలామృతం పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్

**శ్రీరంగాపురం,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అంగన్వాడీ 3వ సెంటర్‌లో శనివారం విహెచ్ఎస్ఎండి ప్రోగ్రాం గ్రామ ఉపసర్పంచ్ చీర్లశివ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వరం అని, వాటి ద్వారా ప్రభుత్వం నెల నెలా పౌష్టికాహారం అందిస్తున్నదని అందుకే ఒక్కో అంగన్వాడీ కేంద్రం ఆరోగ్య నిలయంగా సేవలందిస్తు అత్యాధునిక సాంకేతికతను జోడిస్తూ ప్రభుత్వం పారదర్శకంగా లబ్దిదారులకు పౌష్టికా హారం అందజేస్తుందని అన్నారు. సంపూర్ణ పోషక విలువలు కలిగిన తాజా ఆకు కూరలు, కూరకాయలు మేలు అని సూచించారు. పప్పు దినుసులు ఎక్కువగా వాడడం వలన పోషక విలువలు వస్తాయన్నారు.పుట్టబోయే బిడ్డలు ఆరోగ్య వంతంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని అన్నారు. గర్భిణీలు పౌష్టికాహారంతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని,అంగన్వాడీలో పౌష్టికాహారం తప్పనిసరిగా రోజు వచ్చి తినాలని,అలాగే 7నెలల నుంచి3సంవత్సరాల పిల్లలకి బాలామృతం, గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. అంగన్వాడీ టీచర్ పిల్లల బరువులు తీసుకోవడం జరిగింది. తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు హెచ్‌బీ శాతం ఎంత ఉందని వాళ్లని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సుజాత మదికదలేటి, మహిళా సమైక్య లీడర్ విజయలక్ష్మి, సక్కుబాయి, గర్భిణీలు యశోద, అనిత, చిన్నపిల్లల తల్లులు లావణ్య, సంగీత,శివమ్మ,అంగన్వాడీ టీచర్ మంజులరాణి,ఆయా నాగమ్మ పాల్గొన్నారు.

**పాన్‌గల్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిక్కెపల్లి 2వ అంగ న్వాడీ కేంద్రం పరిధిలోని బాలింతలు గర్భిణీలు చిన్నారులకు శుక్రవారం సర్పంచ్ ముంతా బాలస్వామియాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, ఇచాన్నరులు ఆరోగ్య ంగా ఉండాలనే ఉద్దేశంతో కోడిగుడ్లు పౌష్టికాహారాన్ని ఉచితంగా అందిస్తు న్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన బాలింతలకు గర్భిణీలకుసూచించారు.అంగన్వాడీలో ఫ్రీస్కూల్ లను కొనసాగించాలని అన్నారు. అంగన్వాడీల పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అంగన్వాడీ కార్యకర్తలకు సర్పంచ్ ముంతా బాలస్వామి యాదవ్‌తెలిపారు.పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర, తెరాస నాయకులు ముంత వెంకట్‌రాములు, ఖాదర్ భాష, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం



హాజరైన వయోవృద్ధులు

**మక్తల్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం జరుపుకోవడం జరి గింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధులను చూసుకునే బాధ్యత వారి సంతానానిదేనని తెలిపారు. నిరాదరణకు గురైన వయోవృద్ధులు వారి సమస్యల పట్ల, వివరాల పట్ల వయోవృద్ధులకు హెల్ప్ లైన్ నంబర్ 14567కు ఫోన్ చేసిన తెలపాలని అన్నారు. అనాధ వయోవృద్ధుల కోసం జిల్లాలో వృద్ధుల ఆశ్రమం ప్రారంభించినట్లు తెలిపారు. వయోవృద్ధుల పట్ల ప్రేమానురాగాలతో చూసుకోవాలని అన్నారు. వృద్ధులను వేదింపులకు గురిచేస్తే సంక్షేమ చట్టం 2007 చట్టం ద్వారా కఠినంగా శిక్ష పడుతుందన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షే మాధికారి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రత్యేక క్షేత్ర స్థాయి అధికారిని నియమించినట్లు తెలిపారు. నేరుగా ఇంటి దగ్గరకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటామని తెలి పారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవంలో భాగంగా వృద్ధులకు ఆటల పోటీలు జరిపి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్‌రావు, సీనియర్ సిటిజన్ కమిటి మెంబర్, సిడిపిఓ వెంకటమ్మ, క్షేత్రస్థాయి అధికారి సాయి, వయోవృద్ధులు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్‌కు ఘన సన్మానం



**పెబ్బేరు,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం అయ్య వారి పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర గ్రామంలో సీనియర్ సిటిజన్‌గా అక్కల బాలమ్మ భర్త బక్కన్న గౌడ్ ను శనివారం గ్రామ సర్పంచ్ అక్కల స్వాతి ప్రభాకర్ గౌడ్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రేణుక, టీఏ నరసింహారెడ్డి, అంగన్వాడీ టీచర్స్, ఆశాకార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా కిట్ పంపిణీ

**వెల్దండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన క్రీడా కిట్లను శనివారం మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండలుయాదవ్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ప్రొత్సహిస్తూ జిల్లా స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహ్మా, చాంద్‌పాష, మహేష్, జగన్, గోపాల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు దాసరి సీతరాములు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని శనివారం సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, దశరథం, జగన్, వెంకటయ్య, దేవయ్య తదితరులు ఉన్నారు.

## రజకులపై దాడిని సహించం

**వెల్దండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** రజకులపై చేసిన దాడిని ఏ మాత్రం సహించమని రజక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు మున్సిపాలిటిలో ఐలమ్మ విగ్రహ ఏర్పాటుపై వివాదానికి తెరలేపిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వమే చాకలి ఐలమ్మ విగ్రహాలను పల్లె పల్లెన ప్రతిష్టించాలన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు

**-పీబీఎస్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్యకు జిల్లా ఉత్తమ అవార్డు**



**కల్వకుర్తి, అక్టోబర్1, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని గత 13 సంవత్సరాలుగా సమర్థవంతంగా నిర్వహిస్తూ వృద్ధులకు సేవలందిస్తున్న నిర్వాహకులు పి.వెంకటయ్య జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పీబీఎస్ వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్యకు జిల్లా జెడ్పీ చైర్మన్ పద్మావతి, జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్, జిల్లా సంక్షేమాధికారి వెంకటలక్ష్మిలు అవార్డు ప్రధానం చేసి శాలువాలతో సన్మానించారు.వృద్ధులకు సేవలందించడంఅభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పలువురు నాయకులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ బాలింత మృతి



రాజీవ్ చౌక్‌లో ఆందోళన చేస్తున్న సునిత బంధువులు

**వనపర్తి రాజీవ్‌చౌక్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని మతాశిశు సంరక్షణ కేంద్రంలో చికిత్స పొందుతూ మరణించిన బాలింత సునిత కుటుంబ సభ్యులు రాజీవ్‌చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. సునిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన సునిత అనే గర్భిణీ వైద్యం కోసం 26వ తేదీన మతాశిశు సంరక్షణ కేంద్రంలో చేరారు. డాక్టర్లు అధిక రక్తపోటు ఉందని ఆసుపత్రిలో చేరమని తెలిపారు. వారు తమ స్వగ్రామానికి వెళ్లి మళ్లీ 29వ తేదీన ఆసుపత్రిలో చేరగా సునిత అనే మహిళ మగబిడ్డకు జన్మనిచ్చి తల్లి మరణించింది. అధిక రక్తపోటు వల్ల బాలింత మరణించిందని వైద్యులు తెలిపారు. సునిత బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే సునిత మరణించిందని తమకు న్యాయం చేయాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ దగ్గర ధర్నా నిర్వహించారు. అక్కడికి పోలీసులు చేరుకొని మరణించిన సునిత బంధువులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపి ధర్నాను విరమణ చేశారు.

## ఘనంగా జాతీయ రక్తదాన దినోత్సవం

**మహబూబ్‌నగర్,అక్టోబరు1 ప్రభాతవార్త:** సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రక్తదాన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాదాపు (20) మందికి పైగా రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాదాపు ఇరవై (20) మందికి పైగా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యాలయంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి సిబ్బంది మధుసూదన్, కోటేశ్, సరస్వతి, నాజియా, సహాయఫౌండేషన్‌సభ్యులు రవిందర్‌చారి పాల్గొన్నారు.



# ప్రజాక్షేత్రంలో ఓటు వజ్రాయుధం

**● శతాధిక ఓటరుకు ప్రజాప్రతినిధులు, అధికారుల సన్మానం**

**ఖిల్లాఘనపురం,అక్టోబర్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కిమాయిన్‌పల్లి వసురామ్ తాండా కు చెందిన శతాధిక వృద్ధురాలు పోలింగ్ బూత్ నెంబర్ 19లో గత 80 సంవత్సరాలుగా ఓటు హక్కు ను వినియోగించుకున్న గిరిజన ఓటర్ సాతిని శనివారం ఎంపీపీ కృష్ణా నాయక్, తహసిల్దార్ భానుప్రకాష్ శాలువాపూలమాలలతో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రకియలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే పెద్దవారు వృద్ధులు, వికలాంగులు అందిస్తున్న ఓటు సేవలను అభినందించినట్లు తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశం ఎన్నికల సరళి ఉన్నతంగా నిలిచి ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ట పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో వృద్ధ ఓటర్లు, యువ ఓటర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో కాలానుసారం జరుగుతున్న సామాజిక, రాజనైతిక, ఆర్థిక మార్పులన్నింటికి ఉద్భవిస్తున్న సాంకేతిక మార్పు


శతాధిక వృద్ధురాలైన ఓటరును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

లకు వృద్ధ ఓటర్లు సాక్ష్యాలుగా నిలుస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రక్రియను పటిష్ట పరచడానికి ఎన్నికలను నిజాయితీ గా అందరికి అందుబాటులో ఉండేలా, దేశప్రజలందరు పాల్గొనేలా నిరంతర అభివృద్ధి చెందుతున్న యంత్రాంగానికి నిలువెత్తు నిదర్శనంగా ఓటర్లు నిలుస్తున్నారని తెలిపారు. వృద్ధ, వికలాంగుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీల్ చైర్లు, ర్యాంప్‌లు ఉచిత రవాణా వాలంటీర్ వ్యవస్థను మెరుగుపరచి క్యూలేని ఓటింగ్ సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పిస్తున్నారని గుర్తు చేశారు. 12 డి మారం పూర్తి చేసి ఇంటి నుండి ఓటు వేసే సౌకర్యం వృద్ధులకు, వికలాంగులకు కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియలో ఎన్నో మార్పులు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ప్రజాక్షేత్రంలో ఓటు హక్కును వజ్రాయుధంగా మలిచి రాజ్యాంగ బాద్యతలను నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న ప్రతి ఓటర్ మహాశయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంత సాయిలు, ఎంపీడీఓ విజయ్ కుమార్, నయాబ్ తహసిల్దార్ పరమేష్, మన్యంగౌడ్, గిరిజన మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీడి కార్మికులకు పీఎఫ్ కార్డుల పంపిణీ


నందిమల్ల గ్రామ బీడీ కార్మికులకు పీఎఫ్ కార్డుల పంపిణీ చేస్తున్న దృశ్యం

**అమరచింత,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** బీడి కార్మికులకు గుర్తింపు, పీఎఫ్ కార్డులు ఇవ్వాలని ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా బీడి ఫ్యాక్టరీ యాజమాన్యంతో బీడీ కార్మిక సంఘం నాయకులతో జరిపిన చర్చల ఫలితంగా శనివారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామ రెడ్డి బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యం బీడి కార్మికులకు పీఎఫ్ కార్డులు, గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ పోరాటాల వల్ల కార్మికుల హక్కులను సాధించుకున్నామని, కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని ఆయన బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల గ్రామఎంపీటీసీ హన్మంతు, ప్రగతిశీల బీడివర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సి.రాజు, బి.వెంకటేష్, మహేశ్వరి, సుజాత, వెంకటమ్మ, సరోజ, పద్మ, పల్లవి, పాల్గొన్నారు.

## గిరిజన బాంధవుడు సీఎం కేసీఆర్


సీఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకంను నిర్వహిస్తున్న మండల గిరిజనులు

**నవాబుపేట,అక్టోబర్ 1,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ గిరిజన బాంధవుడని మండల సేవాలాల్ సమితి అధ్యక్షులు కేతావత్ లింబ్యానాయక్ అన్నారు.తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన తండాలను అభివృద్ధికి బాటలు వేసిన కేసీఆర్ ఇప్పుడు10శాతం రిజర్వేషన్ కల్పించడం గిరిజనుల అభివృద్ధి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం,స్థానిక ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకాన్ని నిర్వహించారు.గిరిజనులు సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి వుంటారని నాయకులు ఈసందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడెమోని నర్సిములు,మార్కెట్ వైస్ చైర్మెన్ చందర్‌నాయక్,టీఆర్ఎస్ యువత అధ్యక్షులు మెండెశ్రీను,నాయకులు కొల్లూరు లింబ్యానాయక్,రాజూనాయక్,భగన్‌నాయక్,తరుణ్‌నాయక్,,గోపిచంద్‌నాయక్,పాండునాయక్,శంకర్‌నాయక్,మన్యానాయక్,రాంచెందర్‌నాయక్.తుల్సీ రాం తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు


అనాథ శవానికి అంత్యక్రియలను నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లు

**నవాబుపేట,అక్టోబర్1,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం స్థానిక సర్పంచ్ గోపాల్‌గౌడ్ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలోని దర్గా వద్ద శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని గుర్తించిన స్థానికులు సర్పంచ్‌కు సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం అందించిన సర్పంచ్ సోషల్ మీడియాలో మృతుడి వివరాలను వుంచి బంధువుల కోసం ఎదురు చేశారు.సాయంత్రం దాకా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో వర్కర్ల సహాయంతో మృతదేహాన్ని తరలించి అంత్య క్రియలను నిర్వహించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**వీపనగండ్ల,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** ఉమ్మడి వీపనగండ్ల మండలంలోని బెక్కెం గ్రామంలో దసరా పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని బీపీఎల్ క్రికెట్ పోటీలు బెక్కెం గ్రామంలో శనివారం సీనియర్ జర్నలిస్టు ధారాసింగ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామీణ ప్రాంతంలో యువకులు చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడలపై ఆసక్తి చూపే విధంగా ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రారంభానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచ్, బోరెల్లి పద్మ వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ పోటీలు దిగ్విజయంగా కొనసాగడంతో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి క్రీడాకారులకు ధారా సింగ్ ప్రతి సంవత్సరం రూ.30వేలు బహుమతులు అందజేయడం జరుగుతుంది. అదే విధంగా ఇతర నాయకులు కూడా బహుమతులను అందజేస్తున్నారు. క్రీడాకారుల ప్రోత్సాహం కోసం తన వంతుగా కృషి చేస్తానని ధారాసింగ్ తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడంతో క్రీడాకారులు ధారాసింగ్‌కు అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం ధారాసింగ్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించి తోడ్పాటును అందించాలని క్రీడాకారులు కోరారు. సర్పంచులు పద్మమ్మ తోపాటు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిలాష్‌రావు రంగినేని, వీపనగండ్ల మండల అధ్యక్షుడు జి.బీరయ్య, వెంకట్ రెడ్డి, గ్రామ యువకులు చక్రవర్తి, రామ్‌సింగ్, రంజిత్, ఎంపీటీసీ పుష్పావతి, తెరాస మండల అధ్యక్షుడు ఈదన్న, మార్కెట్ కమిటీ చైర్మెన్ రామచంద్రారెడ్డి, తెరాస సీనియర్ నాయకులు బీమపల్లి యాదవ్, తేజ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభించిన ధారాసింగ్

## క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

**- ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ కల్పన బచ్చిరెడ్డి**

**కోయిల్‌కొండ,అక్టోబరు1 ప్రభాతవార్త:** క్రీడా రంగంలో క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకుని ముందుకు సాగాలని మండల పరిదిలోని ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ కల్పన బచ్చిరెడ్డి అన్నారు. గ్రామసర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి తండ్రి మల్లారెడ్డి జ్ఞాపకార్థం శనివారం ఖాజిపూర్ గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ కల్పనబచ్చిరెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడాకారులు ఓటమి చెందినా అది గెలుపుకు నాందిగా భావించాలన్నారు. క్రీడలు ఆడడం వలన ఎంతో ఆనందం లభిస్తుందన్నారు. క్రీడలలో రాణించాలనే తపన యువతలో ఉండాలన్నారు. క్రీడా మైదానంలో క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం శుక్రవారం పిడుగుపాటుకు 50 మేకలు మృతి చెందగా ఇద్దరు కాపరులకు తీవ్ర గాయాలు కావడంతో వారి కుటుంబాలకు గ్రామ సర్పంచ్ కల్పన బచ్చిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. క్రీడల ప్రారంభోత్సవానికి మండల వైస్ ఎంపిపి పారుపల్లి


క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచ్

కృష్ణయ్య,మండల టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు బి. కృష్ణ, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత భీంరెడ్డి, నల్లవెల్లి సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, గోపాల్, మండల తహసిల్దార్ ప్రేమ్‌రాజ్, ఎంపిడిఓ జయరాం, ఎంపిఓశ్రీదేవి,మండలపశువైద్యాధికారి డా.రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేకల కాపరులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- సిపిఎం రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్**

**కోయిల్‌కొండ,అక్టోబరు 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామ సమీపాన గల ధనగుట్టపై ఉన్న 50 మేకలపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరు మేకల కాపరులకు గాయాలైన సంఘటన ఈనెల 30న గ్రామంలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న రాష్ట్ర సిపిఎం నాయకులు కిల్లెగోపాల్ శనివారం జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు తిరుమలయ్యతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. జరిగిన విషయం గురించి మేకల కాపరులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. దళిత కుటుంబాలకు చెందిన గణేష్, రుద్ర వీరివి నిరుపేద కుటుంబం అని మేకలే జీవనాధారంగా వారి జీవనం సాగుతుందని ఇలాంటి నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకుని అండగా నిలవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 50 మేకలు మృతి చెందడంతో వాటి విలువ రూ. 8 లక్షలు ఉంటుందన్నారు. నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, జిల్లా మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకుని బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇప్పించాలని ఆయన కోరారు. మండల తహసిల్దార్


సంఘటన స్థలంలో మేకల కాపరులతో సిపిఎం రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్

ప్రేమ్‌రాజును కలిసి బాధిత కుటుంబాలకు త్వరగా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదికపంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిపిఎం నేతలు లక్ష్మయ్య, బి.ఆంజనేయులు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రిజర్వేషన్ల పెంపు హామీని నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్

**● ఎంపీపీ కృష్ణా నాయక్**

**ఖిల్లాఘనపురం,అక్టోబర్1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు గిరిజన నాయకులు ఎంపీపీ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. గిరిజన రిజర్వేషన్ 10% పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసిన నేపథ్యంలో గిరిజనులు సంబరాలు జరుపుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గిరిజన రిజర్వేషన్ ను 10% పెంచారని తెలిపారు. గిరిజనులు సీఎం కేసీఆర్ ను జీవితంలో మర్చిపోలేరని ఇంతటి సాహసోపేతమైన గిరిజన రిజర్వేషన్ నిర్ణయం తీసుకున్న కేసీఆర్ వెంటే గిరిజన సమాజం నిలబడుతుందని అన్నారు.10% రిజర్వేషన్ జీఓ అమలు చేయడం ద్వారా ఎంతో మంది నిరుపేద గిరిజన యువతీ, యువకులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన సమాజం పట్ల సానుభూతిని తెలిపిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన తాండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి గిరిజనులకు స్వాపరిపాలన అందించిన మహనీయుడు కేసీఆర్ గిరిజన ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గిరిజనులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని యువతీ. యువకుల హృదయా



సీఎం కేసీఆర్,మంత్రి నిరంజనరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న గిరిజన నాయకులు

ల్లో సీఎం కేసీఆర్ చిరస్మరణీయంగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, సర్పంచులు పీనా నాయక్, శ్రీనునాయక్, నరేష్ నాయక్, రాజు నాయక్, గోవిందు నాయక్, ఎంపీటీసీ నాగన్న,గిరిజన నాయకులు తార్యా నాయక్, భాష నాయక్, శ్రీను నాయక్, రవినాయక్, వాల్యా నాయక్, శ్రీను నాయక్, చంద్రు నాయక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**రాజాపూర్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఇదిగానిపల్లి గ్రామంలో రాజాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటవత్ వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కృషి చేసే యూత్‌జోడో - బూత్ జోడో గ్రామ కమిటిని వేయడం జరిగింది. ఇదిగానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇదిగానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలు, అలాగే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఇదిగానిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎల్. జగన్, ఉపాధ్యక్షులుగా పిట్టెల రాజుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు నూతన యూత్ కాంగ్రెస్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులందరు అనిరుధ్ నాయకత్వానికి పూర్తిగా మద్దతు తెలపడం జరిగింది.కార్యక్రమంలో రాజాపూర్ మండల యూత్ కాంగ్రెస్


నూతన యూత్ కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఎన్నుకున్న దృశ్యం

అధ్యక్షులుజాటవత్ వెంకట్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, సునిత శ్రీనివాస్ నాయక్ ఎంపిటిసి (రంగారెడ్డిగూడ) మాజీ సర్పంచ్ జంగయ్య, పంచాక్షరి, జగన్మోహన్‌రెడ్డి, గొల్ల కిష్టయ్య, నార్యనాయక్, నర్సింహ, భద్రు నాయక్, బి. కృష్ణయ్య, ఎ.రాము, ఇ. వంశీ, మల్లేష్, సురెందర్, రవి, ఆర్. వంశీ, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతి



**అమరచింత,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** పట్టాలు పొందిన లబ్దిదారులకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మేమే ప్లాట్లు పంపిణీ చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ పేదలకు ప్లాట్లు పంపిణీ చేయాలని అమరచింత మున్సిపల్ కేంద్రంలోని దుంపాయికుంట సర్వే నె. 586-87 లో పట్టాలు పొందిన లబ్దిదారులు ముళ్లకంపనుచదును చేసుకొని గుడిసెలు వేసుకొని శాంతి యుతంగా 26రోజులుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించకుంటే భవిస్యత్ లో తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జీఎస్.గోపి,బి.వెంకటేష్,ఎస్.అజయ్, ఆర్ఎన్ రమేష్, ఎస్.రాజు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**రాజాపూర్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగే వివిధ రకాల పండగలకు టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజాపూర్ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో దసరా పండగను పురస్కరించుకుని బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నర్సింలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ దేవేందర్, ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, నాయకులు నరహరి, సత్తయ్య, అల్లె తిరుపతి, గోనెల రమేష్, దస్తగిరి, యాదగిరి, విజయ్, సున్నపు శ్రీనివాస్, బైండ్ల నరసింహ, భీమగళ్ల నరసింహ,రాములమ్మ, మహిళా సంఘాల సభ్యులు, వార్డు సభ్యులు, తహసిల్దార్ రాంబాయి,ఎంపిడిఓ లక్ష్మిదేవి, ఎంపిఓ, ఎపిఎం పాల్గొన్నారు.


రాజాపూర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బచ్చిరెడ్డి

## కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలోని ఇదిగానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు సభ్యురాలు సువర్ణ భర్త జగన్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని ఇదిగానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న మన జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి వెంటనే సువర్ణ తనవంతు సహాయంగా రూ. 15 వేలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా వారికి అందించడం జరిగింది. సువర్ణ కుటుంబ సభ్యులు అనిరుధ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఎల్లప్పుడు అనిరుధ్ అండగా ఉంటామని సువర్ణ కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటవత్ వెంకట్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి,పంచాక్షరి, మాజీ సర్పంచ్ జంగయ్య, జగన్మోహన్‌రెడ్డి, సునిత శ్రీనివాస్,ఎంపిటిసి (రంగారెడ్డిగూడ)నార్యనాయక్, నర్సింహనాయక్, భద్రు నాయక్, నర్సింహ, సురెందర్, రాజు, ఆర్. వంశి, రవి, కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ పెంచిన సీఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు: జడ్పీటిసి


జడ్పీటిసి సభ్యులు మోహన్‌నాయక్

**రాజాపూర్,అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఎస్టీ రిజర్వేషన్‌ను 6 నుంచి 10 శాతానికి రిజర్వేషన్ పెంచిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా గిరిజన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు మోహన్‌నాయక్ పేర్కొన్నారు.

## మాట తప్పని నాయకుడు సీఎం కెసిఆర్

**-రాజాపూర్ ఎంపిపి సుశీల రమేష్ నాయక్**



**రాజాపూర్,అక్టోబరు1 ప్రభాతవార్త:** సీఎం కెసిఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ జిఓ అమలు చేస్తామని అన్నమాట ప్రకారం 10 శాతం రిజర్వేషన్ జిఓను విడుదల చేయడం చాలా సంతోషకరమైన విషయం అని సీఎం కెసిఆర్ గిరిజన జాతి తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. రాజాపూర్ ఎంపిపి సుశీల రమేష్ నాయక్. గిరిజన జాతి బిడ్డలు సీఎం కెసిఆర్ వెంట ఉంటారని అన్నారు. 10 శాతం రిజర్వేషన్ జిఓ అమలు కోసం కృషి చేసిన జడ్చర్ల ముద్దుబిడ్డ మాజీ మంత్రి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసినట్లు ఎంపిపి సుశీల రమేష్‌నాయక్ తెలిపారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన బీఎస్పీ నేతలు


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

**రాజాపూర్,అక్టోబరు1 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాంబాయిని రాజాపూర్ మండల బహుజన సమాజ్ పార్టీ నాయకులు కాకరజాల యాదగిరి నేతృత్వంలో తహసిల్దార్‌ను సన్మానించి స్వాగతం పలికారు. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న వృద్ధాప్య, వికలాంగ, ఒంటరి మహిళ తదితర పెన్షన్లను త్వరితగతిన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మిద్దె యాదయ్య,గువ్వల రాములు,జంగయ్య, బాలు, శ్రీను, శేఖర్, మల్లేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లిలో అధ్వానంగా సీసీరోడ్లు


బండపల్లిలో బురద మయంగా మారిన ప్రధాన కాలనీ రోడ్డు

**పాన్‌గల్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో సీసీరోడ్లు అధ్వానంగా మారాయి, గ్రామంలోని ప్రధాన కాలనీలో గతంలో సీసీరోడ్లు వేసినప్పటికి రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలు రోడ్లపై నడిచేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు, ఉపాధిహామీ, సీడీపీ నిధుల నుంచి ప్రజలకు ఉపయోగపడే రోడ్డు వదిలో ఉపయోగపడని దారుల్లో సీసీ రోడ్లు వేశారని ప్రజలు మండిపడుతున్నారు, గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు ప్రదాన దారిలోసీసీ రోడ్డులేక వర్షపునీరు, బురదనీటిలో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని బండపల్లి గ్రామస్తులు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు సీసీ రోడ్డు వేసి ఇబ్బందులు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విజయవంతమైన జాతీయ రక్తదాన దినోత్సవ శిబిరం



జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** జాతీయ రక్తదాన దినోత్సవం అక్టోబర్ 1ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలోనిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్చందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయం అని జిల్లారెడ్‌క్రాస్ చైర్మెన్ భాజా కుత్బుద్దీన్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించి యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్, ఇతర స్వచ్చంద రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించడం జరిగింది. వీరిని స్ఫూర్తిగా తీసుకొని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువతీ యువకులు స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి రక్తం అవసరం ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు. 25 మంది శనివారం రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.రాజేందర్ కుమార్, యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్, రక్తనిధి కేంద్రం సిబ్బంది శ్రీనివాస్, ఇఫ్తేకర్ అలీ, కార్తీక్, జె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ గ్రౌడర్ మరమ్మత్తుకు లక్ష రూపాయలు కేటాయిస్తాను: ఎంపీపీ మేఘారెడ్డి



**పెద్దమందడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** గ్రామంలోని క్రికెట్ క్రీడ కోసం ఉన్న స్థలం మరమ్మత్తుల గురించి క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు, యువత విజ్ఞప్తి మేరకు ఎంపీపీ మేఘారెడ్డి స్పందించి లక్ష రూపాయల వరకు సొంత నిధుల నుండి ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. శనివారం మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామ సీనియర్ కార్యకర్త టప్పు ఖాజ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎంపీపీ ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన వృద్ధులను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం గ్రామ యువత, క్రీడాకారులు ఎంపీపీ దగ్గరికి వెళ్లి తమకు క్రికెట్ ఆడడానికి గ్రౌండ్‌లో చిన్నచిన్న మరమ్మత్తులు చేపట్టాలని కోరగా వెంటనే లక్ష రూపాయల వరకు సొంత నిధులు ఇచ్చి మరమ్మత్తులు చేయిస్తానని హామి ఇచ్చారు. ఎంపీపీ వెంట వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, నాయకులు బుచ్చిలింగం, శివారెడ్డి, తదితరులు ఉన్నారు.

## అలుగులు పారిన భూత్పూర్ చెరువులు


ఊరచెరువు అలుగు వద్ద పూజలు నిర్వహిస్తున్న నాయకులు

**భూత్పూర్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా భూత్పూర్ పట్టణానికి ఆనుకుని ఉన్న ఊర చెరువుతో పాటు పురాతన చెరువు కతాల్‌ఖాన్ చెరువులు అలుగులు పారుతూ అందరిని ఆనంద పారవశ్యంలో ముంచెత్తాయి. చాలా కాలానికి చెరువులు నిండు కుండల్లా దర్శనమిస్తుండడంతో నాయకులు శనివారం మధ్యాహ్నం ఊరచెరువు అలుగు వద్దకు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి. మురళీధర్‌గౌడ్ నేతృత్వంలో నాయకులు వెళ్లి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌గౌడ్, దళితరత్న బోరింగ్ నర్సింహులు, గద్దం రాములు, గద్దం ప్రేమ్, మంది ఆటో వెంకటయ్య, వడ్ల బ్రహ్మయ్య, యాదయ్య, శ్రీశైలం, నెల్లి నర్సింహులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డులో బతుకమ్మ చీరల పంపిణీ

**భూత్పూర్, అక్టోబరు 1 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డులో బతుకమ్మ చీరలను వార్డు కౌన్సిలర్ గద్దం నాగమ్మతో పాటు నాయకులు మురళీధర్‌గౌడ్, గద్దం యాదయ్య, అశోక్‌గౌడ్ , గద్దం ప్రేమ్, శ్రీశైలం, నెల్లి నర్సింహులు తదితరులు పాల్గొని పంపిణీ చేశారు.

## దాసర్‌పల్లిలో ఈదురు గాలులతో వర్షం
### -నేలకొరిగిన చెట్లు, వరద నీటిలో పత్తిపంట


నీట మునిగిన పత్తిపంట

**చిన్నచింతకుంట, అక్టోబరు1 ప్రభాతవార్త:** మండలంలో ఆయా గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కురిసిన వర్షం ఆయా గ్రామాలను అతలాకుతలం చేశాయి. దాసరిపల్లి గ్రామంలో భారీ ఈదురు గాలుకు చెట్లు కూకలివేళ్లతో సహా నేలకొరిగాయి. పత్తిపంట వరద నీటిలో మునిగింది. గ్రామంలో సుమారు పదిచోట్ల భారీ చెట్లు ఈదురు గాలులకు రోడ్లపైకి ఒరిగిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతోవిద్యుత్‌అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులు, వర్షాలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో సుమారు 1000 ఎకరాలలో పత్తిపంట వరద నీటితో నిండి పోయింది. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా ఆయా గ్రామాలలో పత్తిపంట నీట మునిగింది. చేతికి వచ్చే పంట నీట మునగడంతో రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## భవన నిర్మాణ కార్మికులకు జిల్లా స్థాయిలో హోదాలు

**పెంట్లవెల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికులకు జిల్లాస్థాయిలో హోదాలు దక్కాయి. జిల్లా ఉపాధ్యక్షుడు యాకూబ్, జిల్లా ప్రచార కార్యదర్శి కురువ రాముడు, కార్యవర్గ సభ్యుడు బత్తిని వెంకటేష్‌లకు పెంట్లవెల్లి భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో పూలదండలో, శాలువాలతో సన్మానించారు. వారు ఇంకా అత్యున్నత స్థానాలు దకి ్కంచుకోవాలని, భవన నిర్మాణ కార్మికులకు అందుబాటులో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సుధాకర్, బాలు, లాలయ్య, విష్ణు, అంజి, బాలస్వామి, వెంకటస్వామి, లాలయ్య, గోవిందు, లక్ష్మయ్య, చిన్న వెంకటస్వామి, నిరంజన్, శేఖర్, కాశీం, వెంకటస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాన్‌గల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల పరిదిలోని రేమొద్దుల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మీ సమ్మేళనాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థులు మాట్లాడారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది ఓ గొప్ప కార్యమని చిన్నతనంలో కలిసిమెలిసి చదువుకున్న సందర్భాలను ఆత్మీయ సమ్మేళనం గుర్తు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం పలు హోదాలు ఇతర పనులలో స్థిరపడిన వారు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, కురుమూర్తి, శ్రీనివాస్, గుప్తా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



**పెబ్బేరు రూరల్, అక్టోబర్1 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో 1988-89 బ్యాచ్‌కు సంబందించిన 10వ తరగతి పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 30 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకొని తమ జీవిత అనుభవాలను పంచుకున్నారు.అనంతరం పూర్వ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కళాశాలలో ఉచిత కట్టు శిక్షణ తరగుతులు ప్రారంభం

**ఖిల్లాఘనపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కట్టుశిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థినిలు వృత్తి విద్య అయిన కట్టు మిషన్ నేర్చుకోవాలని అన్నారు. కళాశాలలో విద్యార్థినిలకు మాత్రమే కుట్టు మిషన్ అందిస్తున్నామని అన్నారు. నేటి వరకు కళాశాలలో చేరని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులందరు మంచిగా చదువుకొనే వృత్తి విద్యానైపుణ్యాలను పెంచుకోవడమే కాకుండా ఉన్నతమైన చదువులను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. కాలేజి అభివృద్ధిలో తమ వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. కళాశాలలో మంచి టాపర్ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అంతకు ముందు కళాశాల ఆవరణలో బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు, మండల తెరాస అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, ఉపసర్పంచ్ యాదగిరి, ప్రిన్సిపల్ రాధ, గ్రామ పెద్దలు పట్టాభి రాములు, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్వాపూర్‌లో ఐమాక్స్‌లైట్లను ప్రారంభించిన ఎంపిపి



**దేవరకద్ర రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాపూర్‌లో శనివారం యంపీపీ రమా శ్రీకాంత్‌యాదవ్ ఐమాక్స్‌లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, సర్పంచ్ హన్మంతు, నాగారం పీఏసిఎస్ చైర్మెన్ రవీందర్‌రెడ్డి, నాయకులు రాజు, మధు, రాజేశ్వర్‌రెడ్డి, కతలయ్య, అంజి, రాజేందర్, రాజశేఖర్, రామస్వామి, గౌసొద్దీన్, గోవిందు, వెంకట్రాములు, ఆశన్నలతో పాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు



**పెద్దమందడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల్లో ఒకరైన ఫ్రెండ్ రవి సాగర్, అనారోగ్యానికి గురి కావడంతో తోటి మిత్రులు రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అందజేసిన వారిలో స్నేహితులు అంజి, నరేష్, రాములు, కురుమూర్తి, రాజు, గిరిజ, భీముడు, తిరుపతి, సురేస్, వీరబద్ర, నరసింహా, తిరుపతి రెడ్డి, శివప్రసాద్, అశోక్ రెడ్డి, రాజలక్ష్మి, రాజేశ్వరి, శ్రీనివాస్ అందరి సహకారంతో ఇవ్వడం జరిగింది.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం

- అవసరమైన వయోవృద్ధులకు ఇంటికే భోజనం
- సీనియర్ సిటిజన్ల కోసం మండలాల వారిగా కమిటీలు
- వృద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక అధికారి
- సేదతీరేందుకు అనేక పార్కులు, నెక్లెస్ రోడ్, శిల్పారామం
- రాష్ట్ర పర్యాటక, అబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు1 ప్రభాతవార్త:** ఇన్నాళ్లు, ఈ వయస్సు వచ్చే వరకు వృద్ధులు మనకోసం ఎంతో సేవ చేశారని తిరిగి ఇప్పుడు వారికోసం మనకు చేతనైనంత సేవ చేయాల్సిన తరుణం ఆసన్నమైందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ రెవెన్యూ సమావేశ మందిరంలో మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వయోవృద్ధులను మంత్రి సన్మానించారు. కె. గంగయ్య అనే సీనియర్ సిటిజన్‌ను మంత్రి సన్మానించి పాదాభివందనం చేశారు. జీవితకాలం పిల్లలు సమాజం కోసం ఎంతో సేవ చేసిన వయోవృద్ధులకు తిరిగి మనం ఎంత చేసినా తక్కువేనని మంత్రి తెలిపారు. వయోవృద్ధుల కోసం పట్టణానికి సమీపంలోనే సుమారు రెండు ఎకరాల స్థలంలో ప్రభుత్వం త్వరలోనే వృద్ధాశ్రమం నిర్మించబోతుందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. వృద్ధాశ్రమం పక్కనే అనాథ శరణాలయం కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు అడిగిన వెంటనే మంజూరి చేయించి వైద్యుడు, ల్యాబ్ టెక్నిషియన్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు. టీ హబ్ ద్వారా ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు ధీటుగా 64 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నామని ఈ సౌకర్యాన్ని వయో వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి గురువారం వయోవృద్ధుల కోసమే ప్రత్యేకంగా పిహెచ్‌సిలలో వైద్య సేవలు అందు బాటులో ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు జిల్లాలో తాగునీరు కూడా లేక వయోవృద్ధులుఎంతో ఇబ్బందులు పడేవారని రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిత్యం మిషన్ భగీరథ ద్వారాస్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడి పని చేస్తుంటే ప్రతి అభివృద్ధి పనిని ధ్యేయంగా కొందరు ఆటంకాలు సృష్టిస్తున్నారని కాని మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని చక్కగా అభివృద్ధి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. నెక్లెస్‌రోడ్డు, ఐలాండ్, హ్యాంగింగ్ బ్రిడ్జి, శిల్పారామం వంటి నిర్మాణాలు పూర్తయిన తర్వాత వయోవృద్ధులు సేదతీరేందుకు చక్కని అవకాశం లభిస్తుందనిమంత్రి తెలిపారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం మండలాల వారిగా కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి ఆదెరువు లేని, అవసరమైన వారికి శాంత నారాయణగౌడ్ ట్రస్టు ద్వారా ఇంటికి భోజనం పంపించేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొడుకుల నిరాదరణకు గురైన తల్లిదండ్రులు,అనారోగ్యం వల్లఇబ్బంది పడుతున్న వృద్ధులకు అవసరమైన సాయం చేసేందుకు ప్రత్యేకంగా ఒక లైజనింగ్ అధికారిని నియమించినట్లు మంత్రి తెలిపారు.నాగరాజు9440662543 నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముత్యాల ప్రకాష్ పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పండుగ బతుకమ్మ

- పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి


బతుకమ్మతో ఎంపీపీ తూడి మేఘారెడ్డి

**పెద్దమందడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే పండుగ బతుకమ్మ పండుగని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు.శనివారం పెద్దమందడి మండల కేంద్రంలోని బస్టాగండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన మండల స్థాయి బతుకమ్మ సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలస్థాయి అన్ని ప్రభుత్వ శాఖల నుంచి బతుకమ్మలను ప్రదర్శనగా తీసుకొచ్చి పూజించారు. మహిళలు నాయకులు అందరు కలిసికట్టుగా బతుకమ్మ ఆడారు. మండల పరిషత్, వైద్యశాఖ, రెవెన్యూ, ఐసీడీఎస్ మహిళా సమాఖ్యలతో పాటుతదితర శాఖలుపాల్గొన్నారు. మండల స్థాయి మొదటి బహుమతి పొందిన పెద్దమందడి వెంకటేశ్వర కాలనీ మహిళా గ్రూప్‌కు రూ.5వేలు, 2వ బహుమతి ఐకేపీ మహిళా సంఘంవారికి రూ.3వేలు, మూడవ బహుమతి ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి రూ.2వేల నగదు పురస్కారాలు ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీడీఓ అఫ్జల్, పీహెచ్‌సీ, ఐకేపీ, ఐసీడీఎస్ సిబ్బంది, నాయకులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనుభవాలు నేటితరం యువత స్వీకరించాలి: ఎంపీపీ



వృద్ధులను సన్మానిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** వృద్ధుల అనుభవాలను వారు అనుభవించిన కష్టసుఖాలను నేటితరం యువత స్వీకరించి అందుకు అనుగుణంగా నడుచుకోవాలని పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో ఆయన వృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల పట్ల గౌరవం, మర్యాద,ఆప్యాయత కలిగి ఉండాలని వృద్ధాప్యంలో వారిని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో చేసిన సపర్యాలు మంచి భవిష్యత్ కు దారి తీస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్జలుద్దీన్, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య గౌడ్, టీఆర్ఎస్ నాయకులు బుచ్చిలింగం, రామన్ గౌడ్, శివారెడ్డి, నాగన్న యాదవ్,టీఎంఆర్ యువజన సంఘం సభ్యులు నాగేష్ యాదవ్, తదితరులు ఉన్నారు. అంతకుముందు మద్దిగట్ల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు టప్పు ఖాజ భార్య చనిపోయిన విషయం తెలుసుకొని ఎంపీపీ మేఘారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వయో వృద్ధులను భారంగా కాకుండా బాధ్యతగా చూసుకోండి
### -ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి


వృద్ధులను సన్మానిస్తున్న ఎంపిపి

**చిన్నచింతకుంట, అక్టోబరు1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో మండల వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులను భారంగా కాకుండా బాధ్యతగా చూసుకోవాలని వృద్ధ్యాపం శాపం కాదు అది వరమని భావించి అనుదినం వారిని ఆప్యాయంగా ఆదరించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన అధిక వయస్సు కలిగిన వృద్ధులైన ఎస్. ఎర్రకిష్టన్న, జి.బాలప్ప,గాజుల గఫూర్, జి. రాహెలమ్మ, సి. మరియమ్మలను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలోఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్, ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డి, విపిపి సెక్రెటరీ టికె శర్మ,వృద్ధుల సంఘం నాయకులు జి. మోషె, సి. శివన్న, గోపాల్,విఠల్‌రావు, వార్డు సభ్యులు సి.వరప్రసాద్, ఎం. శారమ్మ, ఎస్. ఎర్రన్న, వివిధ పార్టీల నాయకులు వజీర్‌బాబు, యాకోబు, జి.పీలోగు, ఎస్.శేఖర్, ఎస్.ఐఆర్నాల్డ్,జి. ప్రతాప్ ,రాజు,రవి,శ్రీనివాసచారి, ఎం. సామెల్, ఎంకె విజయ్, జి. అబ్రహాం, ఆగస్టిన్, గజ్జెల రాజు, జయకుమార్, ప్రవీణ్, రామరాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు
### -సర్పంచ్ పాత్లవత్ నీలవేణి


సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న సర్పంచ్

**లింగాల, అక్టోబరు1 ప్రభాతవార్త:** పేదల అభ్యున్నతికై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నట్లు సర్పంచ్ పాత్లావత్ నీలవేణి అన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్‌తో పాటు కార్డులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదపడుతున్నదని అన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఏర్పడిన తక్షణమే ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్పందించి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 51 ఆసరా పెన్షన్లు, ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు ప్రభుత్వం అందజేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూస్తామని భరోసా కల్పించారు. అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ మార్కం పర్వతాలు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్ రెండు షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల

**-ప్రారంభమైన కోయిలకొండ,అంకిళ్ళ వాగుల ఉధృతి**
**-32.5 ఫీట్లకు చేరిని నిటి నిల్వ**



**దేవరకద్ర రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు శనివారం వరద ఉధృతి బాగా పెరిగింది. దీంతో ప్రాజెక్టు 2 షెట్టర్లను ఫీటున్నర ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. వరద నీరు గణనీయంగా ప్రాజెక్టులోని వచ్చి చేరుతుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. గత మూడు రోజులుగా ప్రాజెక్టులోని వచ్చి చేరే నీటి ఉధృతి క్రమేపి పెరుదుతూ వస్తుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 32.5 ఫీట్లకు వచ్చి చేరింది. ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్ద వాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం బాగా పెరుగుతుంది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్దులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరువచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

**ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా:** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా గత కొన్ని నెలలుగా ఆయట్టుకు నీటి సరఫరా కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఆయకట్టుకు నీటి సరఫరాను అలాగే కొనసాగిస్తున్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్‌ను తెరువడంతో బండర్‌పల్లి వాగు ఉధృతి గణనీయంగా పెరిగింది. వాగు నిండా నీరు వెళ్తుంది.

## దుర్గమ్మమాత మండపం వద్ద అన్నదానం




**బాలానగర్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మాత దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శంకర్ నాయక్ తెలిపారు. శనివారం ఈ మేరకు దుర్గామాత మండపంలో అమ్మవారికి శంకర్‌నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు నైవేద్యాన్ని సమర్పించామని అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు.

## లలితాదేవి అలంకరణలో దుర్గామాత

**మక్తల్, అక్టోబరు1 ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులలో భాగంగా శనివారం అమ్మవారు లలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం గణపతిపూజ, అభిషేకం, కలశపూజ, అనంతరం గరుడ వాహనసేవ, మహా మంగళహారతి, సాయంత్రం నృత్య ప్రదర్శన, బతుకమ్మ నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని, వైస్ ఛైర్మన్ అచల రాజశేఖర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు కట్ట సురేష్, వాసవి దేవాలయ కమిటి ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, బోరిశెట్టి భాస్కర్, మనసాని వెంకటేష్, జగదీష్‌గుప్త, పొర్ల వెంకటేష్, కట్ట శ్రీనివాస్,సురేష్,నరేష్, శ్రీనివాస్,రంజిత్,రాకేష్, స్వామి, వడ్వాట్ వెంకటేష్, బుచ్చయ్య, గుబ్బ నర్సింలు,మహిళా సంఘం సభ్యులు మీరాబాయి, విజయలక్ష్మి,పద్మ ఉషారాణి,అశ్విని,అనిత,ప్రసన్న,సంధ్య పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవస్థానంలో వాసవిమాతకు ప్రత్యేక పూజలు

**దేవరకద్ర రూరల్, అక్టోబరు1 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో కొలువుదీరిన వాసవిమాతకు శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా వాసవి మాత అమ్మవారికి ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పలు పూజా కార్యక్రమాలను పూజారి సంజీవచారి అధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

## కల్వకన్నయ్యశెట్టికి ఘన సన్మానం

**దేవరకద్ర రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో దేవరకద్రకు చెందిని జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టికి ఘనంగా సన్మానించారు. మహబూబ్‌నగర్‌లోని బ్రహ్మన్‌వాడీలో నున్న వాసవిమాత అమ్మవారిని నవరాత్రుల సందర్భంగా రూ.5,55,55,555,55 కరెన్సీలతో,10,20,50,100,200,500లతో అలంకరించారు. దీనికి గాను జిల్లా ఆర్యవైశ్య మహాజనసభనుండి దాదాపు అరకిలో వెండీని వాసవిమాతకు అందజేశారు. దీంతో ఆ వాడకు చెందిన వారు ఆర్యవైశ్య మహాజనసభ సభ్యులను సన్మానించారు. అందులో భాగంగానే దేవరకద్రకు చెందిని జిల్లా ఆర్యవైశ్యసంఘంఉపాధ్యక్షుడుకల్వకన్నయ్యశెట్టిని కూడవారు సన్మానించారు.

## శ్రీశాకాంబరి దేవిగా అమ్మవారు దర్శనం

**వనపర్తి టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చౌడేశ్వరి నగర్ లో శ్రీచౌడేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా 6వ రోజు క్షశాకాంబరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 50 కేజీల కూరగాయలతో శ్రీశాకాంబరీ దేవిని బ్రహ్మాండంగా అలంకరణ జరిగింది. తదుపరి లలిత సహస్ర పారాయణం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ శరన్నవారాత్రుల్లో మొదటి రోజు భవాన్ని దీక్ష మాల వేసుకున్న వారు నందిమల్ల రవి, శివకృష్ణ యాదవ్, స్వామి బజరంగ్‌దళ్ జోగులాంబ వనపర్తి జిల్లా సంయోజక్ రాజు స్వామి, వరలక్ష్మిమాత, తిరుపతమ్మ వీరు అమ్మవారి గుడిలో విశేష సేవలందిస్తున్నారు.

## వాసవిమాతకు ఘనంగా కలశాభిషేకం

**దేవరకద్ర రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి కలశాభిషేకం,పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి వారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావాసవిమాతఅమ్మవారుఅలంకరణలోభక్తులకు దర్శన మిచ్చారు.ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంమమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి ,ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

